క్లుప్తంగా

సాయినగర్ కాలనీని పరిశీలించిన అధికారులు

బోథ్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని సాయినగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాలను, దెబ్బతిన్న మట్టి రోడ్లను మండల ప్రత్యేకాధికారి వాజీద్ ఆలీ బుధవారం సందర్శించారు. వర్షపు నీటిని తక్షణమే తొలగించడానికి అవసరమైన చర్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వాజీద్‌అలీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో రమేశ్ పాల్గొన్నారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

ఆదిలాబాద్‌రూరల్: జంబుల్‌ధరి గ్రామ పంచాయతీ పరిధి అడ్డగుట్ట (సొనేరావు గూడ) గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయకుండా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కొలాం సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొడప సొనేరావు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ నిధులు మంజూరు చేయగా, సంబంధిత కాంట్రాక్టర్ స్తంభాలు ఏర్పాటు చేశారని, గ్రామస్తులు సొంత ఖర్చుతో విద్యుత్ సామగ్రి కొనుగోలు చేశారన్నారు. అయినా విద్యుత్ అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. ఇందులో కుమ్రం సూరు యువ సేన జిల్లా అధ్యక్షుడు కుమ్ర రాజు, కొలాం సేవా సంఘం మండల అధ్యక్షుడు కుమ్ర జలపత్‌రావు, తదితరులు ఉన్నారు.

'సొనాలలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తాం'

బోథ్: సొనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తుల అరుణ్, మండల నాయకుల విజ్ఞప్తి మేరకు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య బుధవారం మండల కేంద్రంలో పర్యటించారు. గ్రంథాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. మల్లెపూల నరసయ్య మాట్లాడుతూ త్వరలోనే నిధులు కేటాయించి సొనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు శాలువాతో ఆయనను సన్మానించారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఆర్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి, గాజుల పోతన్న, బత్తుల రమేశ్, కసిరె పోతన్న, పోశెట్టి, భోజన్న, అమృత్ రావు, అనిల్, వినోద్, ఇస పటేల్, రాము, బాపూరావు, మాధవరావు పటేల్, రాందాస్, గంగాధర్, చెట్లపెల్లి సుధీర్, జ్ఞానేశ్వర్, ముండే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జైనథ్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలస్థాయి అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకాధికారి సమావేశం ఏర్పాటు చేశారు. భాస్కర్ నాయక్ మాట్లాడుతూ భారీ వర్షాలతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, అధికారులు వెంటనే పారిశుద్ధ్య పనులు మొదలు పెట్టాలన్నారు. ఎంపీడీవో మహేశ్ కుమార్, తహసీల్దార్ ఆత్రం నారాయణ, ఏపీఎం సుజాత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



నిత్యావసర సరుకులు అందజేస్తున్న మౌనిష్ రెడ్డి

తలమడుగు: మండలంలోని డోర్లీ, రుయ్యాడి, తలమడుగు గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద నీరు ఇళ్లలోకి చేరిన వారితో పాటు ఇళ్లు కూలిపోయిన బాధితులకు సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి బుధవారం నిత్యావసర సరుకులు అందజేశారు. పోచన్న, శ్రీనివాస్ రెడ్డి, పద్మకర్‌రెడ్డి, మహేందర్, కరుణాకర్‌రెడ్డి, భూమన్న, నక్క రాజు, రాకేశ్, సతీశ్, దేవన్న, పోచన్న తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయంపై ఆందోళన

బేల: గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా ఉండడం లేదని మండలంలోని మశాల(బి) గ్రామస్తులు బుధవారం రాత్రి మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ఆందోళన చేశారు. మిగతా గ్రామాలకు సైతం సరఫరా ఇవ్వొద్దంటూ ఆపరేటర్‌తో విద్యుత్ సరఫరా బంద్ చేయించారు. ఉన్నతాధికారులు విద్యుత్ అంతరాయంపై సమాధానం చెప్పే వరకు ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు భైఠాయించారు. ఆందోళన కొనసాగుతోంది.

పొంచి ఉన్న వ్యాధులు

- కుంటలను తలపిస్తున్న ఖాళీస్థలాలు
- వృద్ధి చెందుతున్న దోమలు, ఈగలు
- పట్టించుకోని అధికారులు



విద్యానగర్‌లోని ఖాళీ స్థలంలో నిండిపోయిన మురుగు నీరు

ఇచ్చోడ: అసలే వానాకాలం.. ఆపై కొద్దిరోజులుగా పడుతున్న ముసురు.. ఈనేపథ్యంలో అధికారులు పారిశుద్ధ్యంపై ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మండలవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కాలనీలలో ఎక్కువగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఇందులో వర్షం నీరు నిలవడంతో అవి కుంటలను తలపిస్తున్నాయి. ఇందులో పందులు, కుక్కలు సంచరిస్తుండటంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో కాలనీలో విపరీతంగా దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. పంచాయతీ అధికారులు నీరు నిలిచి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు పలు కాలనీల్లోని ఖాళీ స్థలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేలా చర్యలు తీసుకోవాల్సి ఉండగా, పట్టించుకోవడంలేదని ఆరోపణలు విన్పిస్తున్నాయి.

దుర్గంధం వెదజల్లుతున్న ఖాళీ స్థలాలు..

పలు కాలనీల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండడంతో ఆయా ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. చెత్తాచెదారం నిండిపోవడంతో దోమలు తీవ్రంగా వృద్ధి చెందుతున్నాయి. ఖాళీ స్థలాల్లో చుట్టుపక్కల వారు తమ ఇంట్లోని చెత్తను వేస్తుండడంతో మరింతగా అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది. దీంతో వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, మలేరియా, డెంగీ వంటి వ్యాధులు సంభవిస్తాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కనిపించని ఫాగింగ్..

వానాకాలంలో మండల కేంద్రంలో ఫాగింగ్ చేపట్టాల్సి ఉన్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రతీ కాలనీలో ఫాగింగ్ చేస్తే దోమలు వృద్ధి చెందకుండా అడ్డుకునే వీలుంటుంది. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అసలు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఇచ్చోడ మేజర్ పంచాయతీ ఈవో సురేశ్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

దెబ్బతిన్న పంటల పరిశీలన



పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

సాత్నాల: భోరజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పంటలు పాడైపోవడంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తక్షణ సాయం అందేలా ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అష్రఫ్, బీజేపీ నాయకులు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

బేల: రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని, తద్వారా రైతులను ఆదుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోగ్దూర్, బెదోడ, తదితర రెవెన్యూ గ్రామాల శివారుల్లో భారీ వర్షాలు, పెన్‌గంగ బ్యాక్‌వాటర్‌తో దెబ్బతిన్న పత్తి, సోయా, కంది పంటపొలాలను ఆయన పరిశీలించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రశేఖర్, నాయకులు దత్తా నిక్కమ్, రామెల్లి మోరేశ్వర్, ఠాక్రే మురళీధర్, ఠాక్రే సందీప్, కోడే ప్రదీప్, పోత్రాజే నవీన్, బర్కాడే రాము, తిరుపతి, గజానన్, సంజయ్ తదితరులు ఉన్నారు.

జైనథ్: మండలంలోని సాంగ్వి, కౌఠ, బాలాపూర్, పెండల్వాడ గ్రామాల్లో భారీ వర్షం వల్ల దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుల పంటలు నీట మునగడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు బీజేపీ నాయకులు కరుణాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయ్, ఉల్లాస్, నరేశ్, రాందాస్, రమేశ్, శ్రీకాంత్, రాకేశ్, వైభవ్ తదితరులు ఉన్నారు.

'అధైర్య పడొద్దు అండగా ఉంటా'

సాత్నాల: రైతులు అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏడీసీసీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మెడిగుడ, తోయగూడ గ్రామాలలో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా పత్తి, సోయాబీన్, కంది పంటలు భారీగా నష్టపోయామని రైతులు వాపోయారు. ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. బోనగిరి సంటెన్నా, కుర్సంగా తానాజీ, నాగన్న, ఏనుగు రవీందర్ రెడ్డి, సోయం అవినాష్, చిట్యాల భూ మన్న, పెందూరు మోహన్, రాజ్, సాంబయ్య, కిన క్ విట్టల్, గౌతమ్ రెడ్డి, మేశ్రం శంకర్, నరేశ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన నిరుద్యోగులకు అన్యాయం'



మాట్లాడుతున్న ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ అధ్యక్షుడు సుమేష్ జాదవ్

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల్లో ఐటీడీఏ అధికారులు గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ అధ్యక్షుడు సుమేష్ జాదవ్ ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఆర్టీ పోస్టులు, ఔట్ సోర్సింగ్, గురుకుల నియామకాలలో వంద శాతం గిరిజనులతో భర్తీ చేస్తామని చెప్పి, అర్హతలేని వారిని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిదేళ్లుగా టెట్ అర్హత లేకున్నా ఉద్యోగాలలో కొనసాగుతుండడంతో గిరిజన నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే నెల 10న కమిషనరేట్ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. నాయకులు సీడం గణేశ్, మాధవి, రవి, శివ ప్రసాద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ఆదిలాబాద్‌రూరల్: వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ సర్ఫరాజ్

ఆదిలాబాద్‌రూరల్: వర్షకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సర్ఫరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని యాపల్‌గూడ సబ్‌సెంటర్ పరిధిలోని బంగారుగూడలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 11మందికి రక్తపరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. ఏరియా ఆరోగ్య పర్యవేక్షకులు సుభాష్, ఎంఎల్‌హెచ్ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్త నల్ల ఈశ్వర్ రెడ్డి, ఆశ పుష్పలత ఉన్నారు.

బోథ్: మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో సబ్ సెంటర్‌లోని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో భాగంగా గ్రామస్తులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ప్రతీ మంగళ, శుక్రవారాలు 'డ్రైడే' పాటించాలని సిబ్బంది పేర్కొన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ కవిత, ఎంఎల్‌హెచ్‌పీ సాయిప్రియ, ఏఎన్ఎం సవిత, ఆశా కార్యకర్తలు సుజాత, కృష్ణవేణి, కళావతి పాల్గొన్నారు.

నేరడిగొండ: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సద్దాం అన్నారు. ప్రధానమంత్రి జన్‌మన్‌లో భాగంగా బుధవారం మండలంలోని చించోలి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నిల్వ నీటిలో దోమలు, ఈగలు వృద్ధి చెంది వ్యాధులకు కారణమవుతాయని పేర్కొన్నారు. డాక్టర్ రామకృష్ణ, ఎంపీవో లక్ష్మణ్, హెచ్ఈవో పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఎంఎల్‌హెచ్‌పీ వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, సూర్యకళ, స్వప్న, సాయన్న, శ్రీనివాస రెడ్డి, భూలక్ష్మి, పుష్ప, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నివారించాలి



ప్లాస్టిక్ రహిత బ్యాగులు అందజేస్తున్న తుల అరుణ్ కుమార్

బోథ్: పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో, ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ సొనాల గ్రామంలోని వారసంతలో బుధవారం ప్లాస్టిక్ రహిత బ్యాగులను పంపిణీ చేశారు. తుల అరుణ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిందని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సొనాల మండలంలోని పలు గ్రామాల్లో పలువురు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను తుల అరుణ్ కుమార్ బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్ పాల్గొన్నారు.

ముంపు బాధితులకు పునరావాసం



మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి

బజార్‌హత్నూర్: మండలంలోని బజార్‌హత్నూర్ సాగునీటి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో ముంపునకు గురవుతున్న దేగామ గ్రామ ముంపు బాధితులకు ఎగువ ప్రాంతంలో స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన దేగామ గ్రామంలో పర్యటించారు. ఇటీవల భారీ వర్షాలకు ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించడంతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హీరాలాల్, ఆర్ఐ నూర్‌సింగ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

బోథ్: సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (పీఆర్‌టీయూటీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను మండల శాఖ ఉపాధ్యాయ సంఘం సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ తీసుకొస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఆర్‌టీపీ ప్రసాద్, బోథ్ ప్రధాన కార్యదర్శి సంగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉద్యోగులకు సేవ చేసి పదవీ విరమణ పొందిన తర్వాత కనీసం పెన్షన్ లేకపోవడం విచారకరమని పీఆర్టీయూ నాయకులు బండి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఉద్యోగికి పెన్షన్ పథకం ఉండాలని హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్‌లో ఒక రోజు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం ఉట్నూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరించారు. పెందోర్ బండు, ఆడె జవీందర్, భీంరావ్, బాదు, జగదీష్, రవి, సునీత, విశాఖ, కవిత తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జీవితం యువతకు ఆదర్శం



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నేరడిగొండ: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవితం యువతకు ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావు, మాజీ సర్పంచ్ ఆడే జనార్దన్, మాజీ సర్పంచ్ ఆత్రం నగేశ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీశ్ నాయక్, బొలిశెట్టి రాములు, పాల శంకర్, గంధం నవీన్, కపిల్ జాదవ్, భీమ్‌రావు, ఆత్మ డైరెక్టర్లు కుంట శంకర్, సింగారపు స్వామి, ఎండీ సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు మర్సుకోల గౌతమ్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ టౌన్ అధ్యక్షుడు వసీం, సీనియర్ నాయకులు షేక్ అలీమ్, కొరటి ప్రభాకర్, ఎండీ అఫ్సర్, మహేందర్, ప్రజ్ఞషీల్, షేక్ రహీమ్, ఆఫ్సర్ ఖాన్, మన్సూర్, రాజన్న, దినేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. దివంగత మాజీ ప్రధానీ రాజీవ్‌గాంధీ 81వ జయంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్, నాయకులు సంతోష్, నగేష్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్, ఆర్టీఏ మెంబర్ రాజేశ్వర్, జైవంత్‌లు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిరుదుల లాజర్, నిసార్, అజీం, మహేందర్, ఉమేశ ప్రభాకార్, ఫహీం, జగదీశ్, దేవానందం తదితరులు పాల్గొన్నారు. హస్నాపూర్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు జావిద్, మదన్‌రాజ్, అశోక్, బాపురావు, జాఇద్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బేల: మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, నాయకులు సామ రూపేష్‌రెడ్డి, వాంఖడే వామన్, దేవ్‌తాళే విఠల్, గావుండే ఘణేశ్యాం, బొక్రే శంకర్, మడావి చంద్రకాంత్, గొడే అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రోడ్డుకు మరమ్మతులు

భీంపూర్: మండలంలోని నిపాని గ్రామ సమీపంలోని వంతెన వద్ద గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న ఎస్సై పీర్ సింగ్ నాయక్ గ్రామస్తులతో కలిసి మరమ్మతులు చేపట్టారు. ఏఎస్సై గంగారెడ్డి, కానిస్టేబుల్ ఆశిష్ కుమార్, గ్రామస్తులు ప్రణీత్, దత్తు, అశోక్, బబ్లూ, రవి, రాకేశ్ తదితరులు ఉన్నారు.

వయోజనుల అక్షరాస్యతకు 'ఉల్లాస్'

తాంసి: 15 సంవత్సరాలు పైబడిన వయోజనుల నిరక్షరాస్యత నిర్మూలనకు ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీకాంత్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతీ గ్రామంలోని రిసోర్స్ పర్సన్, వీవో, అంగన్‌వాడీలకు బోధనపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల్లో 1200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, సీసీ మహేందర్ సిబ్బంది ఉన్నారు.

నేడు అన్నదాన కేంద్రం వార్షికోత్సవం

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో గల సత్యసాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నదాన కేంద్రం 13వ వార్షికోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గత 13 సంవత్సరాలుగా లక్షల మందికి అన్నదాన ప్రసాద వితరణ చేస్తున్నామని పేర్కొన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఇచ్చోడ: గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ బండారి రాజు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రాయల్‌ప్యాలెస్‌లో నిర్వహించిన గణేశ్ నిర్వాహకుల సమావేశంలో మాట్లాడారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి అనుమతి కోసం మీసేవలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎస్సై పురుషోత్తం, సెకండ్ ఎస్సై రవీందర్, సిబ్బంది భూమేశ్, నర్సింగ్, కిషోర్ పాల్గొన్నారు.

తలమడుగు: త్వరలో జరగబోయే పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని రూరల్ సీఐ ఫణీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అన్ని గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సై రాధిక ఉన్నారు.

'కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి'

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని బెస్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అజీజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మరాఠీ మీడియం విద్యార్థులకు పెన్నులు, కంపాక్స్ బాక్సులు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఆసిఫ్, పద్మ, ఠాగూర్ పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ

బోథ్: మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ మాసం తన తల్లి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో 165 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఎస్సై శ్రీసాయి మాట్లాడుతూ అనిల్ కుమార్ చేస్తున్న సేవలను అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు బైరీ సతీష్ కుమార్, నవ్యశ్రీ, అనసూయ, సవిత, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నేరడిగొండ: సిరికొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధష్ నడిపి గంగన్న, బోధష్ నర్సింహులు, సూర్యవంశీ రవి, షేక్ మహమూద్‌లు బుధవారం అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒరగంటి పెంటన్న, ఎండీ ఇక్బాల్, తోకల చందు, బియ్యల మల్లేష్, జింక లక్ష్మణ్, ఒరగంటి లస్మన్న, తోకల నర్సయ్య, అష్రఫ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రికి నోటీసు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ఆస్పత్రుల తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని నీతా డెంటల్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఫీజు బోర్డు, తదితర వివరాలపై ఆరా తీశారు. 2011 తెలంగాణ క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రకారం వివరాలు, సదుపాయాలు లేకపోవడంతో ఆస్పత్రి యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ సుమలత తదితరులు ఉన్నారు.

ఇంటింటా ఫీవర్ సర్వే చేయాలి

బేల: పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో ఇంటింటా ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రాథోడ్ నరేందర్ వైద్యసిబ్బందికి ఆదేశించారు. బుధవారం ఇటీవల పెన్‌గంగ వరదకు గురైన మండలంలోని దహెగాం, మణియార్‌పూర్ గ్రామాలను సందర్శించారు. వీధుల్లో పర్యటించి, పరిశుభ్రతపై ఆరా తీశారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు.

ఒకరోజు శిక్షణ

జైనథ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మండలస్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కోర్స్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి గంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో చదువురాని తల్లిదండ్రులకు మూడు నెలలపాటు గంట చదువు నేర్పే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంప్లెక్స్ హెచ్ఎం మద్ది లక్ష్మన్న, ఏపీఎం సుజాత, ప్రధానోపాధ్యాయులు, వీవోఏలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉట్నూర్ యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా ఎండీ షరీఫ్ ఉద్దీన్, కార్యదర్శిగా లక్ష్మణాచారి, కోశాధికారిగా లక్ష్మీకాంతం, అసోసియేట్ అధ్యక్షుడిగా కనకారావు, ఉపాధ్యక్షులుగా జనార్దన్, మసూద్ అలీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ మలిక్, కార్యదర్శిగా శ్యామ్‌రావు తదితరులను ఎన్నుకున్నారు.

రామాయణం సప్తా ముగింపులో ఆడే గజేందర్



పూజలు చేస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ: మండలంలోని కొర్టికల్ గ్రామంలో బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ ఇంటి వద్ద గత ఏడు రోజుల నుంచి నడుస్తున్న రామాయణం సప్తా బుధవారం ముగిసింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, కార్తర్ సింగ్, సాబ్లే కైలాష్, సర్దార్ సింగ్, ఆత్మ డైరెక్టర్ సాబ్లే అందు సింగ్, మౌలానా, ఎండీ సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు ఉన్నారు.